క్లుప్తంగా

భీమవరం వెళ్లి వృద్ధురాలికి పించన్ అందజేత



హనుమాన్‌జంక్షన్ రూరల్: పశ్చిమగోదావరి జిల్లా భీమవరం వెళ్లి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలికి బాపులపాడు మండలం పెరికీడుకు చెందిన వలంటీర్ పింఛన్ అందజేసింది. గ్రామానికి చెందిన తాడి నాంచారమ్మ మోకాలు శస్త్రచికిత్స చేయించుకునేందుకు భీమవరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరింది. విషయం తెలుసుకున్న వలంటీర్ సనపల నాగదుర్గ శుక్రవారం భీమవరం వెళ్లి ఆ వృద్ధురాలికి ఆస్పత్రిలో పెన్షన్ అందించింది. ఈ సందర్భంగా వలంటీర్ నాగదుర్గను సర్పంచ్ పల్లపోతు జాన్ ప్రకాష్, వైస్ ఎంపీపీ పండు రాణి, ఉప సర్పంచ్ మజ్జి దీవెనకుమార్ తదితరులు అభినందించారు.

పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రికి వెళ్లి...

గన్నవరంరూరల్: మండలంలోని మాదలవారి గూడెం గ్రామంకు చెందిన కొల్లి సామ్రాజ్యం అనారోగ్యంతో చిన అవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. వృద్ధాప్య పెన్షన్ లబ్ధిదారు అయిన ఆమెకు వలంటీర్ తుల్లిమిల్లి రాజగోపాల్ శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి పెన్షన్ అందజేశారు. వలంటీర్ సేవను పంచాయతీ కార్యదర్శి కోట సురేష్ బాబు, సచివాలయం కార్యదర్శి కందిమళ్ళ వెంకట రాజశేఖర్ అభినందించారు.

కొనసాగుతున్న పింఛన్ల పంపిణీ

పెనమలూరు: పెనమలూరు మండలం, డాక్టర్ వైఎస్సార్ మున్సిపాలిటీలో లబ్ధిదారులు ప్రతి ఇంటికీ వెళ్లి పింఛన్ సొమ్ము సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పంపిణీ చేస్తున్నారు. మండల పరిధిలో మొత్తం పింఛన్‌దారులు 17,908 మంది ఉన్నారు. వీరికి ప్రభుత్వం రూ.4,98, 25,250 కోట్లు పింఛన్ సొమ్ము మంజూరు చేసింది. ఇందులో తాడిగడప మున్సిపాలిటీలో 12,356 మందికి రూ. 3,44,79,250, మంది ఉండగా మిగితా వారు పెనమలూరు మండల పరిధిలో ఉన్నారు. ఇప్పటివరకు దాదాపు 90 శాతం పింఛన్లు పంపిణీ చేశారు.

రేపు కంటి వైద్య శిబిరం

గుడ్లవల్లేరు: అంగలూరు జ్ఞానసాయి మందిరంలో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు యలమంచిలి నాగమోహన్, లక్ష్మి దంపతులు శుక్రవారం తెలిపారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా ఫౌండేషన్) ఆధ్వర్యంలో శంకర ఐ ఫౌండేషన్ ఈ శిబిరాన్ని దుగ్గిరాల చిన్నబ్బాయి, శ్రీమతమ్మ జ్ఞాపకార్థం చేపట్టనున్నారని పేర్కొన్నారు.

జగనన్నతోనే బంగారు భవిష్యత్తు

- ఎమ్మెల్యే పార్థసారథి
- ముదునూరులో 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం
- ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయం సేకరణ



ముదునూరులో ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

ఉయ్యూరు: రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తు జగనన్నతోనే అని ప్రజలు పూర్తిగా విశ్వసిస్తున్నారని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. ముదునూరు గ్రామంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని శుక్రవారం పెనమలూరు నియోజకవర్గ పరిశీలకులు రావిపాటి సత్యశ్రీనివాస్‌తోపాటు ప్రారంభించారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో కలిసి గృహాలను సందర్శించారు. ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. సంక్షేమ పాలనపై ఆరాతీసి ప్రజల అభీష్టంతో 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లను ఇంటి గోడలపై అంటించారు. వైఎస్సార్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు నివాళుల ర్పించారు. రచ్చబండలో కూర్చుని జగనన్న తోనే మా భవిష్యత్తు కార్యక్రమ ఆవశ్యకతను వివరించి అభిప్రాయాలను సేకరించారు. ఆయన మాట్లాడుతూ పారదర్శకత విధానంతో సంక్షేమ పాలన చేస్తూ గుమ్మం వద్దకే ప్రభుత్వాన్ని తీసుకొచ్చిన ఒక్క మగాడు సీఎం జగన్ అన్నారు. గత ప్రభుత్వ పాలనకు, వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనకు తేడా గమనించి మద్దతు తెలపాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు దాసే రవి, ఎంపీపీలు చీలి కల్పన, నెరుసు రాజ్యలక్ష్మి, కంకిపాడు జెడ్పీటీసీ బాకీ బాబు, ఏఎంసీ చైర్మన్ వల్లభనేని వెంకటేశ్వరరావు, సర్పంచ్ మొవ్వా వెంకట నాగలక్ష్మి, సచివాలయ కన్వీనర్లు పల్లపోతు శ్రీనివాసరావు, నున్న శ్రీను, శ్రీనివాసరాజు, మాజీ ఎంపీపీ తుమ్మూరు గంగారత్నం, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ఉయ్యూరు పట్టణంలోని కాపుల రామాలయం సెంటరులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి ప్రారంభించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు జంపాన కొండలరావు, కౌన్సిలర్లు గోన మదన్, వడుపు గంగాభవాని, సచివాలయ కన్వీనర్ వణుకూరు సురేష్, వెంట్రప్రగడ బాబ్జీ, వడుపు కార్తీక్, పాల్గొన్నారు. 17వ వార్డులో కౌన్సిలర్ రాజులపాటి చిన్ని, కో ఆప్షన్ సభ్యుడు షేక్ ఖలీల్, నాయకులు రాజులపాటి రామచంద్రరావు, షేక్ అబుకలాం, 2, 14, 15, వార్డుల్లో కౌన్సిలర్లు వణుకూరు సుభద్రాదేవి, కూరాడ వెంకటలక్ష్మి, ఎం.లక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ వల్లభనేని నాని పర్యవేక్షించారు.

సీఎం జగన్ పాలనకు బ్రహ్మరథం

రామవరప్పాడు: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సువర్ణపాలనకు రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వైఎస్సార్‌సీపీ గన్నవరం నియోజకవర్గ పరిశీలకుడు రాజు అన్నారు. విజయవాడరూరల్ మండలం నిడమానూరు వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పరిమి వంశీ నివాసంలో శుక్రవారం గొల్లపూడి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 'జగనన్నే మా భవిష్యత్- మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు వాల్ పోస్టర్లు, స్టిక్కర్లతో కూడిన కిట్లు అందజేశారు. కార్యక్రమంలో రూరల్ మండల ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ సువర్ణరాజు, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మల్కాపురం కనకారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్.వెంకటేశ్వరరావు, గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామిశెట్టి అంజనీకుమారి, వైఎస్సార్‌సీపీ మండల వ్యవసాయశాఖ సలహాదారులు యర్కారెడ్డి నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఓంకార్‌రెడ్డి, నిడమానూరు సర్పంచ్ శీలం రంగారావు, ఎనికేపాడు సర్పంచ్ రాచమళ్ల పూర్ణచంద్రరావు, రామవరప్పాడు సర్పంచ్ వరి శ్రీదేవి, సచివాలయాల మండల కన్వీనర్ సాదం వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా కన్వీనర్ మెండె సుధాకర్ పలు గ్రామాల కన్వీనర్లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు పాల్గొన్నారు.



సనత్‌నగర్‌లో వివరాలు తెలుపుతున్న మున్సిపాలిటీ సచివాలయ కన్వీనర్లు

గన్నవరం మండలంలో...

గన్నవరంరూరల్: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విస్తృతంగా నిర్వహించాయి. బల్లిపర్రు గ్రామంలో వైఎస్సార్‌సీపీ గ్రామ కన్వీనర్ కొలుసు చిట్టిబాబు, జిల్లా యూత్ విభాగం ప్రధాన కార్యదర్శి నాగనబోయిన గిరీష్‌రాజ్(నాని), సీనియర్ నాయకుడు పులపాక రాజారత్నం పర్యటించి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మేలు వివరించారు. మహిళలు ఆసరా, చేయూత పథకాలతో తమకెంతో మేలు జరిగిందని చెప్పారు. ముస్తాబాదలో మాజీ సర్పంచ్ కైలే ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ విధానాలు, సంక్షేమ పథకాలు వివరించారు. సచివాలయం కన్వీనర్‌లు సయ్యద్ ఆజాం, తోడేటి లత, రమేష్, వలంటీర్‌లు, గృహసారథులు పాల్గొన్నారు.

పెనమలూరు మండలంలో...

పెనమలూరు: తాడిగడప మున్సిపాలిటీలో శుక్రవారం 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని తాడిగడప మున్సిపాలిటీ సచివాలయ కన్వీనర్లు చాంద్‌బాషా, వేమూరి బాలకృష్ణ ప్రారంభించారు. గృహసారథులు, వలంటీర్లతో కలిసి పలు ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పనితీరు అడిగి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా సచివాలయ కన్వీనర్లు మాట్లాడుతూ గత టీడీపీ పాలన, నేడు జగనన్న పాలనను ప్రతి ఒక్కరూ పరిశీలించాలని కోరారు. గత టీడీపీ పాలనలో పేదలను పట్టించుకోలేదని తెలిపారు. జగనన్న అధికారం చేపట్టిన తరువాత పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ వాస్తవాలు తెలుసుకుని ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు పఠాన్ అహ్మద్‌ఖాన్, సైదా అహ్మద్, అజీజుల్లా, రషీద్, ఈదారాజేష్, తాళ్ల నరేంద్ర, జాఫర్‌ఖాన్, ఎండి.ముబీన్, హఫీజున్నీసా, కార్యకర్తలు పాల్గొన్నారు.

దావాజీగూడెంలో...

గన్నవరం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. దావాజీగూడెంలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఈ కార్యక్రమాన్ని ఏఎంసీ చైర్‌పర్సన్ రామిశెట్టి అంజనీకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ గౌసాని, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పడమట సురేష్ లాంఛనంగా ప్రారంభించారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి ఇంటింటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల నుంచి సేకరించిన వివరాలను ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేశారు. అనంతరం పామర్తినగర్‌లోని ఎస్వీఆర్ కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని కోరారు. మాజీ వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్య, సర్పంచి బడుగు బాలమ్మ, ఉప సర్పంచి వేల్పూరి బసవరావు, పార్టీ నాయకులు రామిశెట్టి వెంకటేశ్వరరావు, మేచినేని బాబు, కైలే శివకుమార్, గిరీష్‌రాజు జలసూత్రం రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

గన్నవరంరూరల్: గోపవరపుగూడెం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని సర్పంచ్ నల్లూరు వెంకటేశ్వరరావు ప్రారంభించారు. గొల్లనపల్లి పశువైద్య చికిత్సా కేంద్రం ఎల్ఎస్ఏ రామకృష్ణ, అటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

గన్నవరం: స్థానిక బుద్ధవరం రోడ్డులోని విశ్రాంత ఉద్యోగుల సేవాభవన్‌లో శుక్రవారం వరల్డ్ హెల్త్ డే సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, గన్నవరం శాఖ అధ్యక్షుడు జాస్తి విజయభూషణ్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం జనరల్ వైద్యులు డాక్టర్ అంజనీకుమార్, దంత వైద్యులు డాక్టర్ సంపత్‌కుమార్, డాక్టర్ స్పందన నేతృత్వంలో 250 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎన్టీఆర్ ట్రస్టు సౌజన్యంతో రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ గన్నవరం శాఖ చైర్‌పర్సన్ చిన్ని మాధవి, సొసైటీ ప్రతినిధులు డాక్టర్ ఎం.విజయకుమార్, గన్నె వెంకట్రావు, ఎం.ప్రభాకరచౌదరి, వి.వి.కృష్ణమోహన్, జాస్తి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కంకిపాడు: పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఎస్ఐ కె.సుధాకర్ కథనం మేరకు..మండలంలోని మంతెన గ్రామంలో ఖాళీ స్థలాల్లో పేకాట శిబిరం నడుస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.22500 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

కట్నం వేధింపులపై కేసు

పెనమలూరు: కట్నం కోసం వేధిస్తున్న అత్తింటివారిపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యనమలకుదురు పెద్దకట్ట ప్రాంతానికి చెందిన రమాదేవి రెండేళ్ల క్రితం విజయవాడకు చెందిన చింతా ప్రదీప్‌ను వివాహం చేసుకుంది. పెళ్లి సమయంలో కట్నకానుకలు ఇచ్చారు. వీరికి ఒక పాప భర్త ప్రైవేటు ఉద్యోగి. అయితే అదనపు కట్నం కావాలని భర్తతో పాటు అత్త హైమావతి, మామ దుర్గారావు వేధిస్తుండటంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

భక్తి శ్రద్ధలతో శిలువ యాత్ర

గన్నవరంరూరల్: మండలంలోని గ్రామాల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడేను భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. ముస్తాబాదలో విచారణ గురువులు ఫాదర్ ఆంతోని బాలజోసఫ్ ఆధ్వర్యంలో శిలువ మార్గం నిర్వహించారు. గ్రామంలోని 14 ప్రదేశాలలో క్రీస్తు ప్రభువు పడిన ప్రయాసలను వివరిస్తూ యాత్ర సాగింది. ఆ ప్రదేశాలలో వందలాది మంది భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కొండపావులూరు గ్రామంలో విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ బి.స్లీవరాజు ఆధ్వర్యంలో శిలువ యాత్ర కొనసాగింది. ముఖ్య అతిథిగా ఫాదర్ సాగర్ పాల్గొన్నారు.